teluguislam.net



# నికాహ్ ప్రాముఖ్యం

**11వ అంశం** **నికాహ్ చేసుకోనివాడు నికాహ్ సున్నత్ యొక్క పుణ్యఫలానికి దూరమవుతాడు**

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం కొంతమంది ప్రియ సహచరులు (రజి) ప్రవక్త సతీమణుల (ర.అన్హా) వద్దకు వచ్చి, ప్రవక్త (స)గారి ఏకాంత (స్వచ్ఛంద) ఆరాధనలను గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత వారిలో ఒకరు 'నేను స్త్రీలను వివాహమాడను' అని అంటే, మరొకరు, 'నేను మాంసాహారం తినను' అన్నారు. ఇంకొకరు 'నేను అసలు రాత్రిపూట నిద్రించను' అని అన్నారు. (ఈ విషయం దైవప్రవక్త (స)కు తెలిసినప్పుడు) ఆయన(స) దైవస్తోత్రం చేసి ఇలా అన్నారు: "ఈ విధంగా చెప్పుకున్న వారికి అసలు ఏమైపోయింది!? నేను రాత్రిపూట నఫిల్ నమాజులు చేస్తాను, నిద్ర కూడా పోతాను. (నఫిల్) ఉపవాసాలూ ఉంటాను, ఇఫ్తార్ కూడా చేస్తాను. (మధ్యలో విడిచిపెడుతుంటాను) స్త్రీలను వివాహం కూడా చేసుకుంటాను. నా విధానం పట్ల విముఖత చూపినవాడు నా వాడు కాడు" - ఈ హదీసును ముస్లిం పొందుపరిచారు.[1]

**12వ అంశం** **ధార్మికుడు, గుణవంతుడైన వ్యక్తి నుంచి వివాహ సందేశం అంది నప్పుడు సకారాత్మకంగా స్పందించకపోతే పరిణామం తీవ్రంగా ఉంటుంది.**

దైవప్రవక్త (స) ప్రవచించారని హజ్రత్ అబూహురైరా(రజి) తెలియజేశారు: ఒక వ్యక్తి మీ వద్దకు వివాహ సందేశం పంపినప్పుడు అతని ధార్మికత, గుణగణాలు సంతృప్తికరంగా ఉన్నాయని మీరు భావిస్తే (మీ అమ్మాయిని) అతనికిచ్చి నికాహ్ జరిపించండి. మీరు గనక అలా చేయకపోతే భువిలో ఉపద్రవం, కల్లోలం జనిస్తాయి." (తిర్మిజీ 1084 హసన్)[2]

**13వ అంశం** **నికాహ్ చేసుకోకపోతే శీలానికి ప్రమాదం పొంచివుంటుంది.**

వివరాలకు 3వ నిబంధన క్రింద ఉన్న హదీసును చూడండి.

**14వ అంశం** **పెళ్ళి చేసుకోనివాని దీన్ (ధర్మం) అసంపూర్ణం.**

వివరాలకు 7వ నిబంధన క్రింద ఉన్న హదీసును చూడండి.

---

1. కితాబున్నికాహ్- బాబు ఇస్తెహ్‌బాబు లిమన్ ఇస్తితా
2. సహీహ్ సుననె తిర్మిజీ లిల్ అల్‌బానీ- మొదటి భాగం, హ.నెం. 865